అడల్ట్స్ ఓన్లీ!

# మైడియర్ రోబో!

శోభనం గది...రాత్రి పన్నెండు గంటలు.


అగరొత్తులు కాలి నుసి అయిపోయాయి. సెంటు గుబాళింపు గదిలోంచి ఎగిరిపోయింది. పాలు చల్లారి పోయి స్వీట్స్ మీదకు చీమలు చేరాయి. ముళ్లుగా మారిన మల్లెల పాన్పు మీద కొత్త పెళ్లికొడుకు విజయ్ అసహనంగా దొర్లుతుంటే కింద చాపమీద కొత్త పెళ్లికూతురు మల్లిక! ఆమె ముక్కు మీదుగా జారుతున్న కన్నీటిని తలగడ తనలో ఇముడ్చుకుంటోంది.

ఆ మూడు రాత్రులూ నరకయాతన...అయినా పగటిపూట మాత్రం పదిమంది ఎదుటా నవ్వుతూ తుళ్ళుతూ నటన!

తర్వాత పట్నంలో కొత్త కాపురం. మూడు గదుల చక్కని ఇంటిలో తాము ఇద్దరే.

మీదే అదృష్టం. అత్తమామలూ, ఆంక్షలూ లేని మన్మధ సామ్రాజ్యాన్ని ఏలుకోండి అని విందారగించవచ్చిన విజయ్ మిత్రులు వేళాకోళం పట్టించినా- వాళ్లది మన్మధ సామ్రాజ్యం కాదు, మౌన సామ్రాజ్యం!

ఆఫీసులో హుషారుగానే వుండే విజయ్ ఇంటికి రాగానే మౌనముని అయిపోతాడు. ఇరు



గుపారుగు వారితో కలివిడిగానే ఉండే మల్లిక భర్త ఆఫీసు నుంచి ఇంటికి రాగానే మూగబొమ్మ అయిపోతుంది.

అలా మరబొమ్మల సంసారం నెలరోజులు సాగాక ఓ సాయంకాలం విజయ్ ఆఫీసు నుంచి రాగానే కాఫీతోపాటు ఒక చీటీ ఇచ్చి కిచెన్‌లోకి పారిపోయింది మల్లిక. ఆ చీటీలో-

''మీ సుఖాలకు నేను అడ్డురాను. మీరు ఎవరితోనైనా...ఎక్కడైనా...''

చీటీ చదువుకుని తాపీగా కాఫీ తాగి కిచెన్‌లోకి వెళ్లాడు విజయ్.

''ఏమిటి నీ ఉద్దేశ్యం? నన్నెవరితోనైనా ఎక్కడైనా కులకమని చెప్పి నువ్వు నీ బాయ్‌ఫ్రెండ్‌తో కులుకుదామనా?''

ఆ గర్జన విని, ఆ ఉగ్ర నరసింహావతారం చూసి గజగజ వణికిపోయిన మల్లిక- కాదు, కాదని చెప్పబోయి నోట మాట రాక భోరున ఏడ్చేసింది.

ఆమె అవస్థ చూసి కరిగిపోయిన విజయ్, ''చూడు మల్లికా! వివాహం అయినా మనం దంపతులు కాలేకపోయాం. మరబొమ్మల్లా పడి వుండి జీవితం దుర్భరం చేసుకునేకంటే కనీసం ఫ్రెండ్స్‌లా కబుర్లు చెప్పుకుంటూ భారాన్ని తేలిక చేసుకోవచ్చుకదా! నేను పెళ్లిచూపులకొచ్చినప్పుడే నీ ప్రేమ వ్యవహారం నాకు తెలియజేసి వుంటే మన పెళ్లి జరిగేదే కాదు. మీలాంటి పిరికి వాళ్లవల్ల మీ జీవితాలేకాదు, మరికొన్ని బతుకులు కూడా దుర్భరం అవుతాయి. పోనీ, రాజీపడి అసలు చెప్పకపోయినా బాగుండేది. కానీ శోభనం రోజున చెప్పి బ్రతుకు దుర్భరం చేశావు. ఇప్పటికైనా అతని అడ్రస్ చెప్పు. నీకు విడాకులిచ్చి అతనితో పెళ్లి జరిపిస్తా. అటు నీ ప్రేమనూ మరచిపోలేక, ఇటు సంసారమూ చేయలేక నిన్ను నీవే శిక్షించుకుంటున్నావు. ఏ తప్పూ చేయని నన్ను శిక్షిస్తున్నావ్'' అంటూ బయటకు వెళ్లిపోయాడు విజయ్.

అలా వెళ్లిన విజయ్ స్నేహితులతో కాలక్షేపం చేసి రాత్రి ఇంటికి రాగానే కళకళలాడే నవ్వు ముఖంతో ఆహ్వానించిన మల్లికను చూసి ఆశ్చర్యపోయాడు.

''నావల్ల మీకు ఏ సుఖమూ లేకపోయిందన్న బాధతో కనీసం మీరైనా సుఖపడాలని అలా చీటీ రాశాను. మీకింత కోపం వస్తుందనుకోలేదు. సారీ. నన్ను క్షమించండి. నాక్కొద్దిగా టైమివ్వండి. ఇకనుంచి మనం ఫ్రెండ్స్'' అంది.

''హమ్మయ్య! మా రోబోకి మాటలొచ్చేశాయ్'' అని నవ్వేశాడు విజయ్. తనూ నవ్వేసింది మల్లిక వివాహం అయిన తర్వాత తొలిసారి.

విజయ్ హుషారుగా ఈల వేస్తూ స్నానం చేసివచ్చి సోఫాలో కూర్చోగానే ''మీకే కూరలు ఇష్టం? ఏం వండమంటారు?'' అడిగింది మల్లిక.

విజయ్ ఆమెను ఎగాదిగా చూసి ''మా రోబోకి మాటలు వచ్చిన సందర్భంగా పార్టీ చేసుకుందాం. హోటల్‌లో భోజనం. తర్వాత సినిమా'' అన్నాడు.

మల్లిక మళ్లీ వాడిపోయింది. విజయ్‌కి కోపం వచ్చేసింది.

''ఫ్రెండ్స్ కూడా హోటల్‌కెళ్లి భోజనం చేయొచ్చు. కలిసి సినిమా చూసే ప్రతి జంటా భార్యాభర్తలే కానక్కరలేదు'' అన్నాడు నిష్టూరంగా.

మల్లిక ఆలోచించింది. తన భార్య మరొకరిని ప్రేమిస్తోందన్న వాస్తవాన్ని ఏ మగాడూ జీర్ణించుకోలేడు. భార్యను చావగొట్టి పశు బలం ఉపయోగించైనా తన హక్కుల్ని అనుభవిస్తాడు. విజయ్ మనుషుల్లో దేవుడు. ఒక ఫ్రెండ్‌గా విజయ్ తనని గౌరవిస్తుంటే ఆయన్ని బాధించడం భావ్యం కాదు అనుకుంది.

★★★

ఓ రోజు ఆఫీసు నుండి హడావుడిగా ఇంటికొచ్చేసి ''మల్లికా! మనం ఎల్లుండే హనీ లెస్ మూన్‌కి వెళ్తున్నాం?'' అన్నాడు.

''హనీలెస్‌మూన్?''

''ఔను. హనీలెస్‌మూన్. నవ దంపతులు వెళ్లేది హనీమూన్. మనం వెళ్లేది హనీలెస్ మూన్'' అని నవ్వాడు విజయ్. వాళ్ల కంపెనీ రెండేళ్లకొకసారి దేశంలో ఎక్కడికైనా విహారయాత్ర వెళ్లి రావడానికి ఖర్చు భరిస్తుంది. విజయ్ కొత్త పెళ్లికొడుకు కాబట్టి హనీమూన్‌కి వెళ్లి రమ్మని బలవంతంగా వాళ్ల బాస్ సెలవూ, డబ్బూ మంజూరు చేసేశాడట. అదీ సంగతి.

మల్లిక మళ్లీ రోబో అయిపోయింది.

''మనం వెళ్లకపోతే ఆఫీసులో అందరూ అనుమానిస్తారు. నీ శీలానికి సెంట్ పెర్సంట్ గ్యారంటీ ఇస్తాలే'' చిరాకుగా అన్నాడు విజయ్.

★★★

వాళ్ళ మొదటి మజిలీ విశాఖ.

బీచ్‌కి సమీపంగా వున్న తాజ్ హోటల్‌లో ముందుగానే రిజర్వు చేసుకున్న గదిలో కాసేపు రిలాక్స్ అయి సాయంకాలం బీచ్‌కి బయలుదేరారు.

జనం కోలాహలానికి దూరంగా కూర్చున్నారిద్దరూ. విజయ్ ఏదో మాట్లాడుతూనే ఉన్నాడు. మల్లిక మాత్రం తన్మయంగా అస్తమిస్తున్న సూర్యుణ్ణి, రంగులు మారుతున్న ఆకాశాన్నీ చూస్తోంది. హఠాత్తుగా ఆమె దృష్టి కొద్దిదూరంలో కూర్చున్న జంట మీద పడి షాక్ అయింది. ఆమె ముఖంలోని కంగారు చూసి-

''ఏమిటలా అయిపోయావ్? ఆ అమ్మాయి నీకు తెలుసా? వాళ్లు మన హోటల్‌లోనే మన ప్రక్క గదిలోనే వుంటున్నారు. గమనించలేదా?'' అడిగాడు.

వాళ్లకి తన ముఖం కనిపించకుండా వెంటనే ఇటు తిరిగి కూర్చుంది మల్లిక. కానీ ఆమె కంగారు తగ్గలేదు. తలనొప్పిగా వుందని లేచింది. దగ్గరలోనే వున్న కాంటీన్‌లో కాఫీ తాగి అలా యూనివర్శిటీవైపు నడిచారు.

★★★

గడియారం రెండుగంటలు కొడుతున్నప్పుడు హఠాత్తుగా మెలకువ వచ్చింది మల్లికకు. లేచి మంచం మీదనే కూర్చుంది. పొడవు చాలని సోఫాలో ఇబ్బందిగా ముడుచుకుని పడుకుని ఉన్నాడు విజయ్. అతని ఇబ్బంది చూసి జాలి కలిగింది మల్లికకు. దీర్ఘంగా నిట్టూర్చి కిటికీ వద్దకు వెళ్లింది.

బయట నిశ్శబ్దంగా వెలుగుతున్న దీప తోరణాలు. పట్టణం అంతా మౌనంగా నిద్ర పోతోంది. సముద్రం ఘోష తన హృదయ ఘోషలాగానే వినిపిస్తోంది.

ఎన్నాళ్లు ఇలా?

ఏమిటి తన జీవితం?

ఆలోచిస్తున్నకొద్దీ అలజడిగా వుంది.

అతని పక్కన కనిపించిన ఆ అమ్మాయి ఎవరు? నన్ను మర్చిపోయాడా పూర్తిగా?

మసకకాంతితో కారిడార్ నిర్మానుష్యం వుంది. అప్రయత్నంగా ఆమె పాదాలు ప్రక్క గది వైపు నడిచాయి. కిటికీవద్ద ఆగాయి. సంశయిస్తూనే కిటికీ కొద్దిగా తెరిచి లోనికి చూసింది.

## చంపక్

## A జోక్స్

### ఫోటోజెనిక్

''సినిమాల్లో నటించడానికెళ్లిన నిన్ను ఫోటోజెనిక్ ఫేస్ కాదని తిరస్కరిస్తే బ్లూఫిల్మ్‌ల్లో ట్రై చేశానంటున్నావు. అక్కడ తీసుకున్నారా?'' అడిగింది లీల తన ఫ్రెండుని.

''లేదు! అక్కడ కూడా ఫోటోజెనిక్ కాదని తిరస్కరించారు!''

-తమ్మిశెట్టి భుజంగరావు (పాలకొల్లు)

### సిగ్గు

శోభనం గదిలో పెళ్ళికొడుకు, పెళ్ళికూతురు ఇలా మాట్లాడుకుంటున్నారు?

''సిగ్గుగా వుందా?'' అన్నాడు వరుడు.

''అవును'' చెప్పింది వధువు

''ఎందుకు?'' అడిగాడు వరుడు.

''అందమైన అమ్మాయిని ఎదురుగా వుంచుకొని ఇంకా లైట్లు ఆర్పనందుకు''

-మామిడి మహేంద్ర (పూణే)

★★★

## హవామహల్

రాజస్థాన్ రాష్ట్ర రాజధాని జయపూర్‌లో దర్శనీయ ప్రదేశాలకు కొరతలేదు. కానీ వాటిలో హవామహల్ చూడకుండా వెళ్తే జయపూర్‌ను చూడనట్లే లెక్క. ఎందుకంటే ఇలాంటి భవనంకాని భవనం ప్రపంచంలో మరెక్కడా లేదు.

హవామహల్‌ను ప్రతాప్‌సింహ్ క్రీ.శ.1799లో నిర్మింపచేశాడు. ఎర్రకారు రాయితో పాతనగరం నడిబొడ్డున నిర్మితమైన ఈ రాజభవనాన్ని ఎడ్విన్ ఎర్నోల్డ్ ఒకసారి చూసి ''ఆహ్లాదకరమైన గాలి వీచే ఈ పర్వతాకార హవామహల్ లాంటి చక్కటి భవనాన్ని అల్లాఉద్దీన్ అద్భుతదీపం కూడ నిర్మించలేదు'' అని ప్రశంసించాడు. హవామహల్‌కు 900 కంటే మించి కిటికీలు ఉన్నాయి.

ఆ కాలంలో స్త్రీలకు పరదా పద్ధతి అమల్లో ఉండేది. తమను ఎవ్వరూ చూడకుండా బయటి దృశ్యాలను తిలకించేందుకు ఈ భవనం నిర్మించబడింది. పిరమిడ్ ఆకారంలో నిర్మించబడిన ఈ భవనం వంకులొంకులుగా తిరిగి పై కప్పులతో అర్ధాష్ట భుజాకారంలో ఉంది. రోడ్డువైపు ఉన్న భవనం తేనెపట్టు రంధ్రాలతో గవాక్షాలతో నిర్మితమైంది. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఈ కట్టడం రాణుల సౌకర్యం కోసం నిర్మించబడింది. పండుగలు, ఉత్సవాల సందర్భంగా నగర



వీధుల గుండా వెళ్ళే మహారాజు సవారీ, కవాతులు, ఊరేగింపులను మహిళలు తిలకించేవారు. విచిత్రమైన విషయమేమిటంటే ఇందులో గదులు లేవు. బాల్కనీలకు వెళ్ళేదారులు, మెట్లు మాత్రమే ఉన్నాయి.

ఐదు అంతస్థులుగల ఈ భవనంలోని మొదటి అంతస్థు ప్రాంగణంలో అందమైన ఫౌంటెన్‌లతో, స్నానాగారాలతో ప్రతాప్ మందిరం ఉంది. రెండవ అంతస్థులో రతన్ మందిరం, అర్ధగోళాకార బాల్కనీ ఉండి, దానిపైనుండి రాజు కింద కొలనులో స్నానం చేసే రాజకన్యల, రాణుల అందాలను వీక్షించేవారు. మూడవ అంతస్థును విచిత్ర మందిరం అని అంటారు. నాలుగవ అంతస్థులో విద్యుత్ సహకారం లేకుండానే చక్కని వెలుతురు ప్రసరించే ప్రకాశ మందిరం ఉంది. ఇక చివరిది, అయిదవది అయిన హవా మహల్ నుండి నగర అందాలను దర్శించవచ్చు. భవనానికి గులాబీ రంగు పులిమినట్లు ఉంటుంది.

ఈ అద్భుత రాజభవనాన్ని లాల్‌చంద్ ఉస్తాద్ నిర్మించాడు. విచారకమైన విషయమేమిటంటే లాల్‌చంద్ ఉస్తాద్ మరెక్కడా ఇలాంటి భవనాన్ని నిర్మించకుండా ప్రతాప్‌సింహ్ అతని చేతులు నరికి వేయించాడు. ఆ తరువాత లాల్‌చంద్ ఉస్తాద్ వారసులకు జాగీరుగా ఒక గ్రామాన్ని బహుమతిగా ఇచ్చాడు.

-నల్లబెల్లి శ్రీమన్నారాయణ

# సెల్‌ఫోన్ విశేషాలు

కేంద్ర ప్రభుత్వం టెలికమ్యూనికేషన్ సెక్టార్‌ని లిబరలైజ్ చేసిన నాటి నుంచి మన దేశంలో సెల్యూలర్ ఫోన్‌ల శకం ప్రారంభమైందని చెప్పవచ్చు. నిర్ణయించిన సెంటర్ల మేరకే వాటి సేవలు పరిమితం.

## ఉన్నత వర్గాలకే సొంతమా?

సెల్‌ఫోన్లని ముద్దుగా పిలువబడే ఈ సెల్యూలర్ ఫోన్ల వినియోగం సింగపూర్ వంటి దేశాలలో సర్వసాధారణమే అయినా మన దేశంలో మాత్రం ఇవి ప్రస్తుతానికి ధనికుల వరకే పరిమితం అయ్యాయి. సెల్‌ఫోన్లలో 'డబుల్ బిల్లింగ్' (కాల్ చేసేవారు, దాన్ని రిసీవ్ చేసుకునేవారు బిల్లు చెల్లించడం) విధానం వుండడం వల్ల మన దేశంలో ఇవి మేనేజర్లు, ఎగ్జిక్యూటివ్‌లు, బిజినెస్‌మెన్‌లు, విఐపిలకు మాత్రమే పరిమితం అయ్యాయి. ఇరవై నాలుగు గంటలూ వ్యాపార వ్యవహారాలతో సతమతమయ్యేవారికి ఇది ఎంతో ఉపయోగకారిగా వుంటుంది. అరచేతిలో ఇమిడిపోయే సైజులో వుండే ఈ సెల్‌ఫోన్ ఎక్కడ్నుంచయినా సులభంగా, అవతలివారితో వ్యవహారాలు డీల్ చేయవచ్చు. కార్డ్‌లెస్ టెలిఫోన్లకంటే ఇవి భిన్నంగా వుండి నిర్ణీత ప్రాంతాలవరకే పని చేస్తాయి. కానీ దీన్ని టూవే రేడియో లింక్‌తో కలిపితే దేశంలో సెల్యూలర్ సర్వీస్ కవరేజ్ ఏరియాలున్నంత మేరా ఇవి పని చేస్తాయి.

## ఎలా పని చేస్తుంది?

ముందే చెప్పినట్టు సెల్‌ఫోన్ సేవలు కొన్ని ప్రాంతాలకే పరిమితం! ప్రభుత్వం ఇతర టెలికమ్యూనికేషన్ (ప్రైవేట్) కంపెనీలకు కొంత ప్రాంతం వరకు సెల్యూలర్ సర్వీసులు ప్రారంభించడానికి లైసెన్స్‌లు ఇస్తుంది. ఈ ప్రాంతాలు సెల్స్ అని పిలువబడే ట్రాన్స్‌మీటింగ్ లేదా రిసీవింగ్ జోన్‌లుగా తిరిగి విభజింపబడతాయి. ఈ సెల్స్‌ను ఎస్‌బిసి (స్విచ్చింగ్ బేస్ సెంటర్) కంట్రోల్ చేస్తుంటుంది.



సెల్‌ఫోన్ ద్వారా చేసిన ఒక కాల్ ఎస్‌బిసి ద్వారా రిసీవర్ సెల్‌ఫోన్‌కి చేరుతుంది. ఈ ఎస్‌బిసి టెలిఫోన్ నెట్‌వర్క్‌లకు అనుసంధానం చేయబడి వుంటుంది. దీనిద్వారా సెల్‌ఫోన్ సేవలు ప్రాంతీయ, జాతీయ, అంతర్జాతీయ టెలికమ్యూనికేషన్ల ద్వారా విస్తరించబడతాయి.

ప్రభుత్వం గరిష్ట ఎయిర్‌టైమ్ చార్జీలను నిర్ణయిస్తుంది. ఈ ఎయిర్‌టైమ్ చార్జీలను కాల్ చేసేవారు, దాన్ని రిసీవ్ చేసుకునేవారు ఇద్దరూ చెల్లించాల్సి వుంటుంది.

సెల్‌ఫోన్ కావాలనుకున్నప్పుడు ముందుగా ఎస్‌ఐఎమ్ (సబ్‌స్క్రైబర్స్ ఐడెంటిటీ మోడ్యూల్) కార్డును పొందాల్సి వుంటుంది. వినియోగదారుడు చెల్లించిన డబ్బు విలువ వరకే ఈ ఎస్‌ఐఎమ్ కార్డు ఇస్తారు. దీనిలో పర్సనల్ ఐడెంటిఫికేషన్ నెంబర్ లేదా పిన్ కోడ్ నెంబర్‌గానీ వుంటుంది. దీన్ని సెల్యూలర్ హ్యాండ్‌సెట్‌లో ఇన్‌సర్ట్ చేసినప్పుడే సెల్‌ఫోన్ పని చేయడం ప్రారంభిస్తుంది. హ్యాండ్ సెట్‌లను సెల్యూలర్ సర్వీస్ ప్రొవైడర్లు విక్రయిస్తారు.

## మెమరీ కెపాసిటీ:

మంచి హ్యాండ్ సెట్‌లు ఇన్‌ఫర్మేషన్‌ను అధికంగా స్టోర్ చేసుకునే మెమరీని కలిగి వుంటాయి. ఈ మెమరీ హ్యాండ్ సెట్‌లో వున్న ఎస్‌ఐఎమ్ కార్డ్ ద్వారా స్క్రీన్ మీదకు వస్తుంది. కీబటన్ నొక్కగానే మెమరీలో స్టోర్ చేయబడిన పేర్లు, టెలిఫోను నెంబర్లు స్క్రీన్ మీదకు వస్తాయి.

## కీపాడ్:

హ్యాండ్‌సెట్‌లోని కీపాడ్ సింపుల్‌గా వుండి కొద్ది బటన్స్ వుంటే ఎంతో సౌలభ్యంగా వుంటుంది. కొన్ని సెట్ల కీపాడ్‌లు బ్లాక్-ఇల్యూమినేషన్లు కలిగి వుంటాయి. దీనివల్ల రాత్రివేళల్లో కూడా కీపాడ్‌ను సులభంగా వాడవచ్చు. సెట్ వినియోగించనప్పుడు కీపాడ్‌కి ఫ్లిప్ ఒక రక్షణ కవచంలా వుంటుంది.

కౌంట్ డౌన్ టైమర్, డ్యూయల్ టైమ్ తెలియజేయడానికి ఉపయోగపడుతూ, పర్సనల్ గ్రీటింగ్స్ తెలియజేయడానికి సెలెక్టెడ్ లాంగ్వేజీలను కూడా కలిగి వుంటుంది.

**-ఎస్. శివరామకృష్ణ**

---

అంతే! డ్రాకులా కంటపడినదానిలా జడుసుకుని ఒక్క పరుగున తమ గదిలోకి వచ్చి మంచంమీద వాలిపోయింది. తాను చూసిందేమిటి?

ఆమె శరీరం గజగజా వణికిపోతోంది. ఎర్రగా కాలిన వెయ్యి సూదులు ఒక్కసారిగా శరీరం అంతటా ఒక్కసారిగా గుచ్చుకున్నట్లు హృదయం విలవిలలాడిపోతోంది. మెదడు నూనెలో వేగిపోతున్నట్టూ, శరీరం అగ్నిగుండంలో కాలిపోతున్నట్టూ నరకం...యమయాతన...ఎంతసేపు అలా కొట్టుమిట్టాడిందో ఆమెకే తెలియదు.

అంతలో హఠాత్తుగా మలయమారుతం వీచి ప్రాణానికి హాయిగా అనిపించింది. ఏవో అమృతహస్తాలు ఆమె నుదుటిని నిమురుతున్నాయి. ఆ చల్లదనం హృదయాన్ని తాకి శరీరాన్ని చల్లబరుస్తోంటే ఏదో వాసన వ్యాపించి హాయిగా వుంది. నెమ్మదిగా, ప్రశాంతంగా కళ్లు తెరిచి చూసిన మల్లిక ఉలిక్కిపడింది.

మంచంమీద తన ప్రక్కనే కూర్చుని విజయ్ తనకు సపర్యలు చేస్తున్నాడు.

దిగ్గున లేచి కూర్చుంది మల్లిక.

''నిద్రలో నీవు బాగా మూల్గుతున్నావు మల్లికా. ఉండబట్టలేక నీ నుదుటిమీద చేయి వేశాను. జ్వరంతో ఒళ్లు కాలిపోతోంది. యుడికులోన్ పట్టించి తడిగుడ్డతో ఒత్తుతున్నాను'' అని ఆగి ''నన్ను నమ్ము. అంతకన్నా మరేమీ చేయలేదు. నా స్పర్శవల్ల మైల పడిపోయావని నీవనుకుంటే నేనేం చేయలేనుగానీ ఒక్క విషయం చెప్పగలను. నీవిప్పుడున్న పరిస్థితిలో నా ఆత్మీయులెవరున్నా నేనిలాగే సపర్యలు చేసేవాడిని!'' అన్నాడు మృదువుగా.

ఇంకా తెల్లవారలేదు. నైట్‌లాంప్ కాంతిలో గది మసకమసకగా వుంది. తన నుదుటి మీద తడిగుడ్డను సర్దుతున్న విజయ్ చేతిని తన చేతిలోకి తీసుకుని పెదవులకు ఆనించుకుంది మల్లిక.

''నా తలలో మంట తగ్గిందండీ. కానీ ఇక్కడ మంట తగ్గలేదు'' అంటూ ఆ చేతిని తన హృదయానికి హత్తుకుంది.

దిగ్భ్రాంతి చెందాడు విజయ్. ఆమె ఛాతీకి అతుక్కున్న అతని చేయి సన్నగా వణుకుతోంది.

''మైడియర్ రోజ్! నా చేతిని వదిలిపెట్టు. లేకపోతే మనం బయలుదేరేముందు నీకిచ్చిన గ్యారంటీ ఏమవుతుందో?'' ఆమె కళ్లల్లోకి సూటిగా చూస్తూ అన్నాడు. ఆమె పట్టించుకోలేదు. చేతిని వదిలి తనే అతని హృదయానికి అతుక్కుపోయి ఏడ్చేసింది.

ఆమె నడుము చుట్టూ ఒక చేయివేసి బలంగా హత్తుకుంటూ రెండో చేతితో ఆమె వీపు నిమురుతూ ఉండిపోయాడు విజయ్. హృదయభారం తీరేవరకూ ఏడ్చి ఏడ్చి ఊరట చెందాక కొంచెం దూరంగా జరిగిందామె.

''తెలిసీ తెలియని వయస్సు. అతనిని ప్రేమించాను. అతడు లేనిదే బ్రతకలేననుకున్నా. మన పెళ్లి నాకొక శాపం అనుకున్నా. కానీ అతడెంత మోసగాడో నాకీ రాత్రే తెలిసింది. మనకు బీచ్‌లో కనిపించినవాడు, మన ప్రక్క గదిలో ఎవరో అమ్మాయితో కులుకుతున్నవాడు మరెవరో కాదు వాడే! ఈ మోసగాడి కోసమా నేనింత తపిస్తున్నాను. వీడి కోసమా నన్ను నేనే శిక్షించుకుంటున్నా!''

''నన్ను కూడా...'' మృదువుగా ఆమె చెవిలో అన్నాడు విజయ్.

''అవును! దేవుడిలాంటి మిమ్మల్ని కూడా బాధించాను. మూర్ఖురాలిని. నన్ను క్షమించండి'' అంది ఆర్తిగా, దగ్గరగా జరిగి అతని మెడ చుట్టూ చేయివేసి.

''నువ్వే నన్ను క్షమించాలి మల్లీ! నీకు తెలియకుండా నీ పెట్టె తెరిచి అతడి ఫోటో, అడ్రస్ చూసాను. అతని గురించి వాకబు చేయించాను. వాడొక మోసగాడని తెలిసింది. అలాని నేను నీతో చెబితే నువ్వు నమ్మవనీ తెలుసు. అతని నిజస్వరూపం నీ కంటబడడానికి ఎంత నాటకం ఆడవలసి వచ్చిందో, ఎంత ప్లాన్ చేయవలసి వచ్చిందో, ఎంత ఖర్చు పెట్టవలసి వచ్చిందో నీకేం తెలుసు?'' అన్నాడు విజయ్.

ఒక్కక్షణం నిశ్చేష్టురాలై ఉండిపోయి తర్వాత-

వెయ్యి మల్లియలు ఒకేసారి విచ్చుకున్నట్లు నవ్వింది మల్లిక.

''రహస్యంగా నా పెట్టె తెరవడం మీ తప్పుకాదు. కొన్ని విషయాలు దాచి పెట్టిన నాదే తప్పు. ఇంక మీ నుండి ఏదీ దాచను. నా జీవితం ఇకపై తెరిచిన పుస్తకం. ఆ పుస్తకంలో మీరేం రాసుకున్నా, ఏం చేసుకున్నా మీ ఇష్టం'' అంది తృప్తిగా.

''ప్రస్తుతం నాకు ఈ రెండు పేజీలు చాలు'' అంటూ అరవిచ్చిన ఆమె రెండు పెదవులను తన పెదవులతో అందుకున్నాడు విజయ్. ★